ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 15.06.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి.
2. ప్రభుత్వ పాఠశాలలపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.
3. అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే తొలి విద్యాలయాలుగా అభివృద్ధి చేస్తున్నామని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.
4. ఈ నెల 18వ తేదీ నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ వెల్లడించింది.

---------------------------------

**రేవంత్ స్కూల్స్**

వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందన్న ముఖ్యమంత్రి.. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని, దేశ ప్రగతిని తీర్చిదిద్దే ఆలయాలు పాఠశాలలని కొనియాడారు. విద్యే గొప్ప సంపద అని, విద్యార్థులంతా కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలను సాధించి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.

**పీటీసీ - హైదరాబాద్**

------------------------------------

**అల్పాహారం**

ప్రభుత్వ పాఠశాలలపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సర్కారు బడుల్లో మౌలిక సదుపాయాలు పెంచుతున్నామన్నారు. నిపుణులైన ఉపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అందరూ బాధ్యత తీసుకోవాలని మంత్రి కోరారు. హైదరాబాద్ లోని రాజ్‌భవన్ బడిలో అల్పాహారం, పాలు పథకాన్ని మంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో ప్రీ-ప్రైమరీ నుండి పన్నెండవ తరగతి వరకు చదివే విద్యార్థులకు రోజు ఉదయం అల్పాహారంతో పాటు పాలు లేదా రాగి జావ అందించనున్నారు.

**పీటీసీ - హైదరాబాద్**

----------------------------------

**సీతక్క**

అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే తొలి విద్యాలయాలుగా అభివృద్ధి చేస్తున్నామని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. హైదరాబాద్ లోని మల్లేపల్లి సెంటర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఈరోజు "అమ్మ మాట – అంగన్‌వాడీ బాట" కార్యక్రమానికి నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్‌తో కలిసి మంత్రి సీతక్క చిన్నారుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రీ-స్కూల్ విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేసి, ప్రాథమిక పాఠశాలల్లో చేరనున్న చిన్నారులకు విద్యారంభ ధృవపత్రాలు అందజేశారు.

**డెస్క్**

--------------------------------

**వాకిటి శ్రీహరి**

మహబూబ్‌నగర్ జిల్లాను సాగునీటి పరంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. రాబోయే రెండేళ్లలో

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఆకాశవాణితో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడుతూ..

**బైట్ - రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి.**

**పీటీసీ – మహబూబ్ నగర్**

------------------------------

**హౌజింగ్**

ఎల్ఐజీ, ఎంఐజీ ఇళ్ల కోసం కోర్ అర్బన్ ఏరియా ఎకానమీ పరిధిలో నిర్మించే బహుళ అంతస్తుల సముదాయాలకు కావాల్సిన స్థలాల సేకరణపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గృహనిర్మాణ శాఖకు సూచించారు. ఎలాంటి వివాదాలు లేని స్థలాలను ఎంపిక చేసి నిర్మాణాలు చేపట్టాలన్నారు. క్యూర్ పరిధిలో నిర్మించే ఇళ్లపై ముఖ్యమంత్రి అంతర్గత సమీక్ష నిర్వహించారు.

**డెస్క్**

-----------------------------

**సాలార్జంగ్ మ్యూజియం**

హైదరాబాద్‌కు చార్మినార్ ఎంత గుర్తింపు తీసుకువచ్చిందో.. సాలార్‌జంగ్ మ్యూజియం కూడా అంతే గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించిందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మ్యూజియం ప్లాటినం జూబ్లీ వేడుకలను గవర్నర్ నిన్న సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మ్యూజియం కేవలం తెలంగాణకే కాకుండా దేశ సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనమని, ప్రపంచ సంస్కృతుల సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.

**డెస్క్**

--------------------------------

**రామచందర్ రావు**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీజేపీని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు  రాంచందర్ రావు విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రక్రియ కాదని, దేశంలో ఇప్పటివరకు 12 సార్లు జరిగిన సాధారణ ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియేనని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కూడా ఈ ప్రక్రియ జరిగిందని, అప్పుడు ఏ పార్టీ వ్యతిరేకించలేదని గుర్తు చేశారు.

**పీటీసీ - హైదరాబాద్**

--------------------------------

**ఆది శ్రీనివాస్**

త్వరలోనే  వేములవాడ రాజేశ్వర స్వామి  ఆలయ అభివృద్ధిని పూర్తి చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.  ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఆలయ ఈవో రమాదేవితో కలిసి  ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా  అది శ్రీనివాస్ మాట్లాడుతూ..

**బైట్ – ఆది శ్రీనివాస్**

**పీటీసీ - సిరిసిల్ల**

---------------------------------

**వాతావరణం**

ఈ నెల 18వ తేదీ నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ సూచించింది. ప్రధానంగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు పడతాయని హెచ్చరించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు నుంచి మూడు రోజుల పాటు ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

**పీఎస్**

------------------------------

**యోగా మేడ్చల్**

ప్రపంచ వ్యాప్తంగా యోగాకు గుర్తింపు రావడం భారతీయులకు గర్వకారణమని యోగా శిక్షకురాలు మరీచిక తెలిపారు. యోగా వల్ల శారీరకంగా ఆరోగ్యం కలగడమే కాకుండా మనస్సుకు ప్రశాంతత సక్రమ జీవన విధానానికి దోహదపడుతుందని ఆమె ఆకాశవాణితో చెప్పారు.

**బైట్ – మరీచిక**

**పీటీసీ - మేడ్చల్ మల్కాజ్ గిరి**

---------------------------------

**జగదీష్ రెడ్డి**

రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేకున్నా, . టెండర్లు పిలవకుండానే హ్యాం రోడ్లకు ప్రారంభోత్సవాలు చేసేందుకు ముఖ్యమంత్రి పర్యటనలు చేస్తున్నారని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ప్రజలు నమ్మడం లేదన్నారు.

**పీటీసీ - నల్గొండ**

----------------------------------

**స్కూల్స్**

వేసవి సెలవుల అనంతరం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డిఇఓ సచ్చిదానంద స్వామి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 14 రకాల యాజమాన్యాలలో 1 లక్ష 558 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని పాఠశాలలో మామిడి తోరణాలు కట్టి విద్యార్థులకు స్వాగతం పలికారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

----------------------------------

**సిరిసిల్ల స్కూల్స్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు పున: ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి బడిబాట షెడ్యూల్ కూడా జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. మొదటి రోజు అమావాస్య సెంటిమెంట్ కనిపించింది.

**పీటీసీ – సిరిసిల్ల**

----------------------------------

**స్కూల్స్ భద్రాద్రి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,641 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఈరోజు నుంచి పునఃప్రారంభమయ్యాయి. అయితే ఈరోజు అమావాస్య కావడంతో చాలా స్కూళ్ళలో హాజరు శాతం తగ్గింది.

**పీటీసీ - భద్రాద్రి**

--------------------------------

**పాఠశాలలు ప్రారంభం**

ఈరోజు నుంచి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పాఠశాలలను సుందరంగా అలంకరించి ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వాగతం పలికారు.

**పీటీసీ - నల్గొండ**

-------------------------------

**దినోత్సవం**

ఈరోజు ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం జరుపుకుంటున్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న శారీరక, మానసిక, ఆర్థిక వేధింపులు, నిర్లక్ష్యం గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. 2011లో ఐక్యరాజ్యసమితి దీనిని అధికారికంగా గుర్తించింది. వృద్ధుల పట్ల జరుగుతున్న వివక్ష, హింస, మోసాలు, వారిని

కుటుంబం లేదా సమాజం నుండి వేరుచేయడం వంటివి ఇందులో ప్రధాన సమస్యలుగా గుర్తించారు.

**జీఎస్**

----------------------------

**టెట్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేపటి నుంచి ఈనెల 22 వ తేదీ వరకు నిర్వహించనున్న టీజీ టెట్–2026 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లాలో 1,217 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు.

**పీటీసీ - భద్రాద్రి**

-------------------------------------

**వర్షాలు**

ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో భారీ ఈదురు గాలులకు చెట్లు నేలకొరిగాయి. ఐదు మండలాల్లో వర్షం కురియగా, తిర్యాని మండలంలో 27.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తాండూర్ నుండి తిర్యానీకి వెళ్లే ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

----------------------------

**రఘునందన్ రావు**

భారతదేశంలో అత్యంత సమర్థవంతంగా, అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన నరేంద్ర మోదీ.. పేదల ప్రజల సంక్షేమాన్నే లక్ష్యంగా పెట్టుకున్నారని, అందుకే ప్రజలు నరేంద్రమోదీని ఇంతగా అభిమానిస్తున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. కాంగ్రెస్ హయాంలో రోజుకు 11 కిలోమీటర్లు మాత్రమే జాతీయ రహదారులు నిర్మించగా.. ఎన్డీఏ హయాంలో రోజుకు 34 కిలోమీటర్ల చొప్పున రహదారులు వేశారని పేర్కొన్నారు.

**పీటీసీ - మెదక్**

------------------------------

**SIR**

ఓటర్ మ్యాపింగ్ పై ఈరోజు జనగామ జిల్లా పాలకుర్తిలో బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

**పీటీసీ - జనగామ**

--------------------------------

**జాగ్రత్తలు**

వర్షాలు, బలమైన గాలుల ప్రభావంతో  భారీవృక్షాలు, చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలపై పడే అవకాశం ఉందని ప్రజలు, రైతులు జాగ్రత్తలు పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ  ఎస్ఈ వేణుమాధవ్ ఒక ప్రకటనలో కోరారు.

**పీటీసీ - సిరిసిల్ల**

----------------------------

**కలెక్టర్ పర్యటన**

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మికంగా పర్యటించారు. మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పట్టణ పారిశుధ్య నిర్వహణ, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు.

**పీటీసీ - నాగర్ కర్నూల్**

--------------------------------